# భారత ప్రణాళికలు

1. భారత ప్రణాళికా సంఘం మొదటి డిప్యూటీ చైర్మన్?

**జ: గుల్జారీలాల్ నందా**

2. సామ్యవాద తరహా సమాజ స్థాపన అనే లక్ష్యం ఏ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రకటించారు?

**జ: రెండో ప్రణాళిక**

3. భారత ఆర్థిక ప్రణాళిక ముఖ్య అంశం?

**జ: నియమిత కేంద్రీకరణ, సూచనాత్మక స్వభావమున్న ప్రణాళికా విధానం**

4. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల సంఘాన్ని ఏ ప్రణాళికా కాలంలో ఏర్పాటు చేశారు?

**జ: రెండో ప్రణాళిక**

5. సూచనాత్మక ప్రణాళికను మొదట ప్రవేశపెట్టిన దేశం?

**జ: ఫ్రాన్స్**

6. మొదటి ప్రణాళికలో అవలంబించిన వృద్ధి నమూనా?

**జ: హరాడ్ డోమార్**

7. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రారంభించిన మొదటి రాష్ట్రం?

**జ: పంజాబ్**

8. సామాజిక సేవా రంగానికి ఏ ప్రణాళికలో అత్యధిక నిధులు కేటాయించారు?

**జ: 11వ పంచవర్ష ప్రణాళిక**

9. సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజనలో విలీనమైన కార్యక్రమాలు?

**జ: జవహర్ గ్రామ సమృద్ధి యోజన, ఉపాధి హామీ పథకం**

10. ఉపాధి హామీ పథకాన్ని ఏ ప్రణాళికలో ప్రారంభించారు?

**జ: 8వ ప్రణాళిక**

11. సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజనను ఏ కార్యక్రమంలో విలీనం చేశారు?

**జ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం**

12. 13 శాతం మేరకు ధరలు తగ్గిన ప్రణాళిక?

**జ: మొదటి పంచవర్ష ప్రణాళిక**

13. రెండో ప్రణాళికలో ఎవరి వృద్ధి నమూనా ను తీసుకున్నారు?

**జ: మహలోనబిస్**

14. మూడో ప్రణాళికలో ఏ రంగాలకు ప్రాధాన్యమిచ్చారు?

**జ: రవాణా, కమ్యూనికేషన్స్**

15. అసంతులిత వృద్ధి వ్యూహాన్ని ప్రతిపాదించింది?

**జ: హర్ష్‌మన్**

16. హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌ను ఏ ప్రణాళికలో ఏర్పాటు చేశారు? **జ: ఐదో ప్రణాళిక**

17. ఐదో పంచవర్ష ప్రణాళిక రూపకర్త?

**జ: డి.పి.ధర్**

18. 'హిందూ గ్రోత్ రేట్' పదాన్ని ఉపయోగించింది?

**జ: కె.ఎన్.రాజ్**

19. ఎన్ని అంశాలకు సంబంధించి లక్ష్యాలు నిర్ణయించుకునే స్వేచ్ఛను 11వ ప్రణాళికలో రాష్ట్ర ప్రభుత్వాలకిచ్చారు?

**జ: 13 అంశాలు**

20. 1946 ప్రణాళిక సలహా బోర్డును ఎవరి అధ్యక్షతన ఏర్పాటు చేశారు?

**జ: కె.సి. నియోగి**

21. దేశంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

**జ: 1952**

22. దీర్ఘదర్శి ప్రణాళికా లక్ష్యం?

**జ: ద్రవ్యోల్బణ రహిత సుస్థిరత, ఆర్థిక వృద్ధి, సాంఘిక న్యాయం**

23. మొదటి ప్రణాళిక మొత్తం వ్యయం?

**జ: ₹ 1960 కోట్లు**

24. ధైర్యంతో కూడిన ప్రణాళిక (Bold plan) గా దేన్ని భావిస్తారు?

**జ: రెండో పంచవర్ష ప్రణాళిక**

25. మూడో ప్రణాళిక విజయవంతం కాకపోవడానికి కారణాలు?

**జ: ద్రవ్యోల్బణం; అధిక మూలధన ఉత్పత్తి నిష్పత్తి; చైనా, పాకిస్థాన్‌లతో యుద్ధాల కారణంగా ఆశించిన విదేశీ సహాయం అందకపోవడం.**

26. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రకటించారు?

**జ: 2008 ఆగస్ట్ 15**

27. బంగ్లాదేశ్ విమోచన, కాందిశీకుల భారం లాంటి సమస్యలు ఎదుర్కొన్న ప్రణాళిక

**జ: నాలుగో ప్రణాళిక**

28. రెండో ప్రణాళికలో ప్రభుత్వరంగ పెట్టుబడి? **జ: ₹4672 కోట్లు**

29. నాలుగో ప్రణాళికలో అన్ని రంగాల్లో సాధించిన ఉత్పత్తి లక్ష్యాల కంటే తక్కువగా ఉండటానికి కారణం?

జ: **ప్రతికూల వాతావరణం విద్యుచ్ఛక్తి కొరత, పారిశ్రామిక అశాంతి, రవాణా ఇబ్బందులు.**

30. వివిధ వస్తువుల భౌతిక ఉత్పత్తి లక్ష్యాల ప్రాతిపదికగా రూపొందించిన ప్రణాళిక?

జ: **భౌతిక ప్రణాళిక**

31. జిల్లా, రాష్ట్ర స్థాయిల నుంచి రూపొం దించిన ప్రణాళిక?

జ: **వికేంద్రీకృత ప్రణాళిక విధానం**

32. భారతీయ టెలిఫోన్ పరిశ్రమను మొదటి ప్రణాళికలో ఎక్కడ ఏర్పాటు చేశారు?

జ: **బెంగళూరు**

33. సహకారోద్యమం ప్రారంభమైనప్రణాళిక?

జ: **మొదటి ప్రణాళిక**

34. రాంచీలో భారీ ఇంజనీరింగ్ కర్మాగారాన్ని ఏ ప్రణాళికలో ఏర్పాటు చేశారు?

జ: **రెండో ప్రణాళిక**

35. ప్రణాళికల్లో వేతన వ్యూహం అమలు చేయనందువల్లే పేదరిక నిర్మూలన సాధ్యంకాలేదని పేర్కొన్నది?

జ: **ఆచార్య బ్రహ్మానంద**

36. నేషనల్ ప్లానింగ్ కౌన్సిల్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ: **1965**

37. కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం?

జ: **నిర్దేశించిన ప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధి ద్వారా పేదల అభ్యున్నతి**

38. హిందూస్తాన్ షిప్‌యార్డ్ ఎక్కడ నిర్మించారు?

జ: **విశాఖపట్టణం**

39. ఏ కమిటీ సూచన మేరకు సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమం ప్రారంభించారు?

జ: **ఫోర్డు ఫౌండేషన్**

40. స్తబ్దుగా ఉన్న ఆర్థిక వ్యవస్థను చైతన్యవంతం చేసి.. సాధించిన ప్రగతి, స్వావలంబన ఎంతో గర్వించ దగ్గ విషయమని జనతా ప్రభుత్వం ఏ ప్రణాళికలో అభిప్రాయ పడింది?

జ: **ఆరో ప్రణాళిక**

41. 8వ పంచవర్ష ప్రణాళిక కాలం?

జ: **1992–97**

42. 8వ ప్రణాళిక ప్రారంభ కాలంలో దేశం ఎదుర్కొన్న సమస్యలు?

జ: **తీవ్ర ద్రవ్యోల్బణం, ప్రభుత్వ ద్రవ్యలోటు అధికంగా ఉండటం, ప్రతికూల వ్యాపార చెల్లింపుల శేషం.**

43. వందేమాతరం పథకం ఎప్పుడు ప్రారంభమైంది? **జ: 2004**

44. ప్రణాళికా సంఘం మొదటి అధ్యక్షుడు?

జ: **జవహర్‌లాల్ నెహ్రూ**

45. ప్రణాళికల్లో ప్రభుత్వ రంగ పెట్టుబడికి అవసరమైన విదేశీ సహాయం ఏ సంస్థల నుంచి లభిస్తుంది ?

జ: IMF, IDA, ADB

46. మొదటి ప్రణాళికలో దేశీయ బడ్జెట్ వాటా?

జ: **73 శాతం**

47. విదేశీ సహాయం ఏ ప్రణాళికలో ఎక్కువ?

జ: **3వ ప్రణాళిక**

48. కేవలం 5 శాతం విదేశీ సహాయం ఏ ప్రణాళికలో తీసుకున్నారు?

జ: **8వ ప్రణాళిక**

49. ప్రభుత్వ రంగ సంస్థల వాటా దేనిలో భాగంగా ఉంటుంది?

జ: **దేశీయ బడ్జెట్ వనరులు**

50. లోటు దారీ ద్రవ్యం వల్ల ఏర్పడే ఫలితం?

జ: **ద్రవ్య సప్లయ్ పెరిగి ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడతాయి.**

51. ఓంకారేశ్వర్ ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో ఉంది?

జ: **మధ్యప్రదేశ్**

52. తీస్తా బ్యారేజ్ ఏ రాష్ట్రంలో ఉంది?

జ: **పశ్చిమబెంగాల్**

53. చిత్తరంజన్ రైలింజన్ల కర్మాగారం ఏ ప్రణాళికలో ఏర్పాటు చేశారు?

జ: **మొదటి ప్రణాళిక**

54. జాతీయ ఆహార భద్రతా మిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ: **2007 మే**

55. నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ: **1972**

56. 10వ పంచవర్ష ప్రణాళిక సాధించిన వృద్ధి?

జ: **7.8 శాతం**

57. సాంద్ర వ్యవసాయ ప్రాంత పథకం ఉద్దేశం?

జ: **వ్యవసాయ దిగుబడులు పెంచటం**

58. ఎడారి ప్రాంత అభివృద్ధి కార్యక్రమం ఏ ప్రణాళికా కాలంలో అమలు చేశారు?

జ: **ఐదో ప్రణాళిక**

59. ఆమ్ ఆద్మీ బీమా పథకాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

జ: 2007 అక్టోబర్ 2

60. రైతు వ్యవసాయ సర్వీస్ సెంటర్లను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ: **1983-84**

61. జనశ్రీ బీమా యోజన లక్ష్యం

జ: **దారిద్ర్యరేఖకు దిగువనున్న పేదలకు బీమా సౌకర్యం**

62. 1966-69ను ప్రణాళికా యుగంలో ఏమని వర్ణిస్తారు?

జ: **ప్రణాళికా విరామం**

63. రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజనను ఎప్పుడు ప్రారంభించారు?

జ: **ఏప్రిల్ 4, 2005**

64. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన లక్ష్యం?

జ: **వ్యవసాయ రంగంలో 4 శాతం వృద్ధిరేటు సాధించటం**

65. ఆహారం-పని- ఉత్పాదకతకు ప్రాధాన్యమిచ్చిన ప్రణాళిక?

జ: **ఏడో ప్రణాళిక**

66. ఉపాధి హామీ పథకాన్ని మొదట ప్రవేశపెట్టిన రాష్ట్రం?

జ: **మహారాష్ట్ర**

67. గంగా కల్యాణ్ యోజనను ఏ పథకంలో విలీనం చేశారు?

జ: **స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన**

68. దారిద్ర్యరేఖకు దిగువన నివసించే 65 ఏళ్ల మించిన వృద్ధులకు నెలకు 10 కేజీల బియ్యం ఉచితంగా ఇవ్వడానికి ఉద్దేశించిన కార్యక్రమం

జ: **అన్నపూర్ణ**

69. ఉజ్వల పథకం ఎప్పుడు ప్రవేశ పెట్టారు?

జ: **2007 డిసెంబర్ 4**

70. ఆర్థికాభివృద్ధి లేనిదే మానవ వనరుల అభివృద్ధి సాధ్యం కాదని గుర్తించిన ప్రణాళిక?

జ: **8వ ప్రణాళిక**

71. సర్వోదయ ప్రణాళికను ప్రతిపాదించింది

జ: **జయప్రకాశ్ నారాయణ్**

72. పరిపక్వత అనే అంశంపై ప్రణాళికా విధానం ఆధారపడి ఉండాలని చెప్పింది?

జ: **జవహర్‌లాల్ నెహ్రూ**

73. ఇందిరాగాంధీ జాతీయ వికలాంగుల పించన్ ప్రారంభమైంది?

జ: **2009 సెప్టెంబర్ 16**

74. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించడానికి ఏర్పాటైన ప్రత్యేక సంస్థ? జ: కపార్ట్

75. ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన నిధి?

జ: **జాతీయ పునరుజ్జీవనిధి**

76. సంతులిత వృద్ధి వ్యూహాన్ని ప్రతిపాదించింది?

జ: **రగ్నర్ నర్క్స్**

77. ప్రధాన మంత్రి గ్రామోదయ యోజనను ప్రారంభించిన సంవత్సరం?

జ: **2000**

78. పేద గర్భిణులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి ప్రవేశపెట్టిన పథకం?

జ: **జననీ సురక్ష యోజన**

79. ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజనను ఏ కార్యక్రమంలో విలీనం చేశారు?

జ: **ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం**

SAKSHI